PRGI NO: TGTEL/25/A2356
# మేకార్తి దినపత్రిక
మంగళవారం 17-03-2026 | పేజీలు : 6 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 195 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

# మైనార్టీల సంక్షేమం, 4 శాతం రిజర్వేషన్లకు పెద్దపీట వేస్తాం

- రంజాన్ కేవలం పండుగ కాదని, ఆత్మ శుద్ధి చేసుకునే సమయం ఇది
- ఎల్బీ స్టేడియంలో ముస్లింలకు ఇఫ్తార్ విందులో సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి

ఈ సర్కార్ మీకు అండగా ఉంటుందని స్పష్టీకరణ



తమ ప్రభుత్వం మైనార్టీలకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే ప్రతి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమంలో మైనార్టీలకు సింహాభాగం ఇచ్చి అభివృద్ధి వైపు నడిపించే ప్రయత్నం చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం నాడు ఎల్బీ స్టేడియంలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసం సమాజంలో సఖ్యత, సోదర భావం పరిఢవిల్లాలి అని ఆకాంక్షించారు. ఈ ప్రభుత్వం మీది, నేను మీ సోదరుడిని మనమంతా కలిసి హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రాన్ని ముందుకు తీసుకు వెళ్తాం అని పిలుపునిచ్చారు. రంజాన్ కేవలం పండుగ కాదని, ఆత్మ శుద్ధి చేసుకునే సమయం ఇది అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రభుత్వం తరపున ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినందుకు సంతోషం గా ఉందని అన్నారు. సోదరభావం తీసుకువచ్చి మతసామరస్యం తో కలిసి మెలిసి ఉండాలని ఇప్పటికే ప్రభుత్వం ముస్లిం లకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ప్రభుత్వ ప్రతి కార్యక్రమం లో మైనార్టీ కు సింహ భాగం ప్రాదాన్యత ఇస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

# మోగిన నగారా

4 రాష్ట్రాలు, 1 కేంద్రపాలిత ప్రాంతంలో పోలింగ్ తేదీలను ప్రకటించిన ఈసీ

- మొత్తంగా 824 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు
- 30న గెజిట్ నోటిఫికేషన్ విడుదల




దేశంలో మళ్లీ ఎన్నికల హడావుడి మొదలుకానుంది. బంగాల్, కేరళ, తమిళనాడు, అసోం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల తేదీలను భారత ఎన్నికల సంఘం వెల్లడించింది. ఈ మేరకు కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్కుమార్, కమిషనర్లు సుఖ్బీర్ సింగ్ సంధూ, వివేక్ జోషీలు ఆదివారం సాయంత్రం మీడియా సమావేశం ఏర్పాటు చేసి షెడ్యూల్ అనౌన్స్ చేశారు. తమిళనాడు (234), పశ్చిమ బెంగాల్ (294), కేరళ (140), అస్సాం (126)తోపాటు పుదుచ్చేరి (30) రాష్ట్రాల్లో మొత్తంగా 824 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి.

## పుట్టా మహేశ పై చర్యలకు చంద్రబాబు సిద్ధం



- డ్రగ్స్ కేసు ఆరోపణలపై పార్టీ అధిష్టానం సీరియస్ పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని పుట్టా మహేశ్కు ఆదేశం
- వివరణ కోరుతూ నోటీసులు ఇవ్వాలని పల్లా శ్రీనివాస్ కు చంద్రబాబు సూచన

డ్రగ్స్ కేసులో తన పేరు వినిపించిన నేపథ్యంలో పుట్టా మహేశ్పై వచ్చిన ఆరోపణలను తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీరియస్గా తీసుకున్నారు.

## ఈ నెల 22న రైతు భరోసా నిధుల విడుదల

- సిద్దిపేట జిల్లా నర్మెట్టలో పాల్గొంటున్న సీఎం రేవంత్ రెడ్డి
- నిధులను రైతులకు అధికారికంగా విడుదల చేయనున్న సీఎం



తెలంగాణలోని రైతులకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. ఎన్నికల వాగ్దానం లో భాగంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'రైతు భరోసా' పథకం నిధులను ఈ నెల 22వ తేదీన విడుదల చేసేందుకు ప్రభుత్వం ముహూర్తం ఖరారు చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. తొలి విడత నిధుల విడుదల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది రైతుల ఖాతాల్లో నేరుగా నగదు జమ కానుంది.

## ఘనంగా మహిళల హాకీ వరల్డ్ పోటీలు



తెలంగాణ క్రీడా రంగానికి అంతర్జాతీయ గుర్తింపు తీసుకొచ్చిన క్రీడా వేడుక ప్రపంచ కప్ అర్హత కోసం పోటీ్న 8న ప్రారంభోత్సవానికి విచ్చేసిన సీఎం రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు రాష్టంలో అంతర్జాతీయ ప్రమాణాలతో క్రీడా విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని, దేశ క్రీడా రంగానికి కేంద్ర బిందువుగా తెలంగాణ ఉండాలని సీఎం రేవంత్రెడ్డి ఆదేశించారు. దశాబ్దాల క్రితమే ఆఫ్రో-ఏషియన్ గేమ్స్కు ఆతిథ్యమిచ్చిన ఘనత హైదరాబాద్కు ఉందని, భవిష్యత్తులో ఒలింపిక్స్కు కూడా వేదికగా మార్చాలని ఆకాంక్షించారు. ఒలింపిక్స్లోని ప్రతి క్రీడలో పతకాలు దక్కేలా తెలంగాణ క్రీడాకారులను తీర్చిదిద్దాలని స్పష్టంచేశారు.

## పోలవరం ప్రాజెక్టుకు అడ్వాన్స్

విడుదల చేసిన నిధులు రూ.1508 కోట్లు
ఏపీ వినతికి స్పందించిన కేంద్రం



ఆంధ్రప్రదేశ్కు జీవనాడిగా భావిస్తున్న పోలవరం ప్రాజెక్టు పనులను వేగవంతం చేయడానికి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పలు కీలక చర్యలు చేపట్టింది. దీర్ఘకాలంగా నిలిచిపోయిన పనులను తిరిగి ప్రారంభించడం,సాంకేతిక సమస్యలను పరిష్కరించడం, కేంద్రంతో సమన్వయం పెంచడం వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రాజెక్టు పురోగతిపై సమీకలు తరచుగా నిర్వహించారు.

## బాధ్యతాయుత నాయకత్వానికి సిద్ధం


- విమర్శలను ఫీడ్ బ్యాక్ గా స్వీకరిస్తానన్న మంత్రి
- పిల్లలకు నాణ్యమైన
- ఆహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యం
- ప్రజల ఆశయాలకు మంత్రి నారా లోకేష్

రాజకీయాల్లో వచ్చే విమర్శలను ఫీడ్బ్యాక్గా స్వీకరిస్తూ ప్రజలకు మెరుగైన పాలన అందించడమే తమ లక్ష్యమని రాష్ట్ర మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. బాధ్యతాయుత నాయకత్వం అంటే ప్రజల సమస్యలను వినడం, వాటికి సరైన పరిష్కారాలు చూపడం అని ఆయన అన్నారు.



## మూసీ బ్యూటిఫికేషన్ పేరిట లూటిఫికేషన్

మూసీ బ్యూటిఫికేషన్ పేరిట లూటిఫికేషన్ చేసి సీఎం రేవంత్రెడ్డి రూ.కోట్లు కొల్లగొడుతున్నారని మాజీ మంత్రి హరీశ్రావు విమర్శించారు. పీఆర్సీ రిపోర్టు వస్తే ఉద్యోగులకు జీతాలు పెంచాల్సి వస్తుందన్న కారణంతో దానిని పొడిగిస్తున్నారని ఆరోపించారు. ఉపాధ్యాయులకు వేతనాలు ఎక్కువగా ఉన్నాయని, వాటిని తగ్గించాలని విద్యాకమిషన్ రిపోర్టులో ఉందన్నారు. ఇది ముమ్మాటికీ రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా తయారు చేసిన నివేదిక అని ఆరోపించారు. మూసీ సుందరీకరణకు రూ. 1.50 లక్షల కోట్ల నిధులుంటాయిగానీ, విశ్రాంత ఉద్యోగులకు ఇచ్చేందుకు రూ. 10 వేల కోట్లు లేవా? అని ప్రశ్నించారు.



# సంపాదకీయం

## గిరిజన కలం పలుకుతోంది

గిరిజన సంస్కృతిని పరిరక్షిస్తున్నాం అన్న పేరుతో వారికి ప్రత్యేక స్థానం ఆపాదించి వారినీ వారి ప్రాంతాలనూ ప్రత్యేక వార్తా కథనాలుగానూ, పరిశోధక అంశాలుగానూ ఎంచుకున్నాం తప్ప వారి జీవన స్థితిగతుల గురించి, వారిదైన ఆస్తిత్వం, పేదరికం, జీవన పోరాటాల గురించి ఆలోచించే తీరిక మనకు లేదు. నిన్నటిదాకా వారి గోడు వారు వ్యక్తం చేసుకునే అంత అక్షర పరిజ్ఞానం వారికి లేదు, ఉన్న కొద్ది మౌఖిక సాహిత్యమూ తెలుగు జానపద సాహిత్యంలో అంతర్భాగం అయిపోయి గిరిజన సాహిత్యం అనే పలుకే లేకుండా పోయింది. ఇప్పుడిపుడే తమకు అందుబాటులో గల తెలుగు సాహిత్యం సాయంతోనే గిరిజనులు తమ భావవ్యక్తీకరణ చేయడం ఆరంభించారు. గిరిజన యువత మొదట ఆకలి బాధ తీర్చుకోవడానికి ప్రభుత్వ గిరిజన ఆవాస కేంద్రాల్లో చేరి క్రమేణా బడిబాట పట్టి వరి బువ్వ రుచితో పాటు అక్షరాల రుచి మరిగి ఉన్నత చదువులు చదివి ఉద్యోగ ఉపాధి బాట పట్టి తమలోని అక్షర జ్ఞానం సాయంగా సృజనాత్మకత పెంచుకొని రచయితలుగా రూపాంతరం చెందారు.

18వ శతాబ్దం నుండే ఆదిలాబాద్ ప్రాంతంలో ప్రారంభమైన గిరిజన సాహిత్యం అన్ని ప్రాంతాలకు వ్యాపించినా, అదంతా గిరిజనేతరులు రాసిన "సానుభూతి గిరిజన సాహిత్యం" అనే చెప్పాలి. 21వ శతాబ్దం ప్రారంభంలో మొదలైన గిరిజన యువత సాహితీ సృజనతో గిరిజన సాహిత్యం రూపురేఖలు మారిపోయాయి. అచ్చమైన స్వానుభవ ప్రామాణిక గిరిజన సాహిత్యం మొదలైంది. ఎవరి బాధ గురించి వారే చెప్పడంలో ఆ బాధ తీవ్రత పూర్తిగా తెలుస్తాయన్నది, ఒకరి బాధను మరొకరు చెప్పడంలో ఆ తీవ్రత పలచబడుతుంది అన్నది స్వాను భవ గిరిజన సాహితీవేత్తల వాదన. గిరిజన సమాజాన్ని విభజించుకున్నట్టే స్వానుభవ గిరిజన సాహిత్యాన్ని కూడా మైదాన ప్రాంత, అటవీ ప్రాంత గిరిజన సాహిత్యా లుగా విభజించుకోవచ్చు.మైదాన ప్రాంత గిరిజన జాతి లంబాడాలకు లిపి లేకపోయినా వారి సాహిత్యం తెలుగు లిపి సాయంతో వెలువడుతూ 'కేంద్ర సాహిత్య పురస్కారం' పొందే స్థాయికి చేరుకుంది. ఈ సామాజిక వర్గ గిరిజనులు విద్యాపరంగా కూడా విశేషమైన కృషి చేస్తూ విశ్వవిద్యాలయ చదువులతో పాటు పరిశోధనలు సైతం చేసి వివిధ శాఖల్లో ఉన్నత, అత్యున్నత, రంగాలలో పదవులు చేపడుతున్నారు. సృజన రంగంలో కూడా విశేషంగా కృషి చేస్తున్నారు. నిజామాబాద్‌కు చెందిన సునావత్ రమేష్ కార్తీక్ నాయక్ తమ లంబాడా కుటుంబాల్లో నిత్యం చూసే సంఘటనలనే కథా వస్తువులుగా చేసుకుని వారి సంస్కృతీ సాంప్రదాయాలను ప్రపంచానికి చెప్పాలనే లక్ష్యంతో గోర్ బంజారా కథలను చక్కని శైలిలో అక్షరీకరించి 'ఢావ్లో' (విషాదగీతం) అనే కథా సంపుటి రాశాడు. 26ఏళ్ల వయసులోనే 2024 కేంద్ర సాహిత్య యువ పురస్కారాన్ని పొందిన తొలి గిరిజన యువరచయితగా చరిత్రలో నిలిచాడు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయ ఆచార్యుడు గోనా నాయక్ తన జీవిత చిత్రాన్ని కావ్యంగా రాసిన 'బతుకు' (2022) దీర్ఘ కవిత తొలి బంజారా గిరిజన దీర్ఘ కవితగా నిలిచింది. వీరు విశ్వవిద్యాలయ స్థాయిలో లంబాడ భాషా వికాసం కోసం విశేషమైన కృషి చేస్తున్నారు.గిరిజన తొలి మహిళా ఉపకులపతిగా, పరిశోధకురాలిగా నిలిచిన ఆచార్య సూర్యాధనుంజయ్ 'నల్లగొండ జిల్లా బంజారా సాహిత్యం జీవన చిత్రణ'పై పరిశోధన చేశారు. 'బంజారా నానీలు', 'కొంగు బంగారం' వంటి రచనలు చేశారు. 'కాక్లా' (2008) బంజారా కథతో ప్రసిద్ధి పొందిన తొలి బంజారా కథకుడు భూక్యా తిరుపతి కూడా కేంద్రీయ విశ్వవిద్యాలయం ఆచార్యుడే. మరికొందరు బంజారా యువత కూడా తమ లంబాడా సాహితీ వికాసం కోసం కృషి చేస్తున్నారు.

రాయలసీమకు చెందిన ఎరుకల సామాజిక వర్గ తొలి గిరిజన రచయితగా పలమనేరు బాలాజీ పేరు చెప్పాలి. ఉద్యోగరీత్యా మండల అభివృద్ధి అధికారిగా ఉంటూనే రచయితగా కృషి చేస్తున్నారు. 1991లోనే కథారచనకు శ్రీకారం చుట్టినా, మొదట సాధారణ సామాజిక అంశాల కథలు రాసిన తర్వాత తమ సామాజిక వర్గ నేపథ్య కథలు రాయటం మొదలుపెట్టారు. 2009లో 'గది లోపలి గోడ' అనే తొలి గిరిజన కథ రాశారు, అనంతరం 'ఏకలవ్య కాలనీ' (2024) పేరుతో పూర్తి గిరిజన కథా సంపుటి ప్రచురించారు. నెల్లూరు ప్రాంతానికి చెందిన ఉపన్యాసకుడు వర్ధమాన గిరిజన కథా రచయిత, పరిశోధకుడు పులి చెంచయ్య తమ యానాది గిరిజన జీవితాల వాస్తవ చిత్రాలను కథలుగా వెలువరిస్తున్నారు.

సవర గిరిజన నేపథ్యం నుంచి వచ్చిన ఆంగ్ల భాష అధ్యాపకుడు మల్లిపురం జగదీష్ ఉత్తరాంధ్ర గిరిజన జీవితాలను అద్దం పడుతూ అనేక కథలు కవితలు రాసి తొలి సవర గిరిజన కథకునిగా నిలిచారు. ఆయన రాసిన 'అక్షరాల దారిలో' (2000) తొలి గిరిజన కథ కాగా, పిదప 'శిలకోల' (2011), 'గురి' (2018) సంపూర్ణ గిరిజన కథా సంపుటాలు, 'దుర్ల' అనే కవితా సంపుటి రాశారు. పాల్వంచకు చెందిన కోయ గిరిజన ఉపాధ్యాయని, తొలి గిరిజన మహిళ కథా రచయిత్రి పద్దం అనసూయ తెలుగు భాషపై పట్టు సాధించి చిన్నతనంలో అమ్మమ్మ చెప్పిన కథల ప్రేరణతో, తమ సంస్కృతి సాంప్రదాయాలే వస్తువులుగా కథలు రాస్తూ 'చప్పుడు' (2019) కథా సంపుటి వెలువరించారు. కేవలం కథలు రాయడమే కాక గిరిజన భాషల అనువాద కార్యశాలల్లో, సెమినార్లలో పాల్గొంటూ తమ గిరిజన సంస్కృతి గొంతును వినిపిస్తున్నారు.

మానుకోటకు చెందిన అధ్యాపక గిరిజన కవి పెనుక ప్రభాకర్ అచ్చంగా గిరిజన సంస్కృతి సమాజాల నేపథ్యంలో కవితలు రాసి 'తూతకొమ్ము' (2023) కవితా సంపుటి ప్రచురించి తొలి గిరిజన కవిగా నిలిచారు. వరంగల్ ప్రాంతానికి చెందిన మరో కోయ గిరిజన కవయిత్రి, అధ్యాపకురాలు కుంజా కళ్యాణి "నా భాషలోనే రాస్తాను, నా గొంతులోనే పలుకుతాను" అంటూ 'కంకపొద' (2024) కవితా సంపుటి ప్రచురించి తొలి గిరిజన కవయిత్రి అయ్యారు.

వ్యాస ప్రక్రియలో విశేష కృషి చేస్తున్న తొలి కోయ గిరిజన వ్యాస రచయిత గుమ్మడి లక్ష్మీనారాయణ. మహబూబాబాద్ ప్రాంతానికి చెందిన వీరు వృత్తిరీత్యా మండల విద్యాధికారిగా సేవలు అందిస్తూనే... రచయితగా తమ సామాజిక వర్గపు మూలాలను వెతుకుతున్నారు. 'ఇప్పటికీ ఆదివాసులు వెనకడుగే...' అనే వ్యాసం 1998లో ప్రచురితమైంది మొదలు వందలాది వ్యాసాలు రాశారు. 'ఆదియోధులు అజరామరులు' (2021), 'అనంతయానం' (2024) అనే వ్యాస సంపుటాలు ప్రచురించారు. తాడ్వాయికి చెందిన కోయ గిరిజన సహోదరులు మైపతి సంతోష్, డాక్టర్ మైపతి అరుణ్‌లు తమ జాతికి చెందిన మూలాల గురించి విస్తృత స్థాయిలో పరిశోధనలు, క్షేత్ర పర్యటనలు చేస్తూ తమ గిరిజన సాహిత్యానికి ప్రామాణికత చేకూర్చే పనిలో నిమగ్నమయ్యారు. వృత్తి రీత్యా ఉపాధ్యాయుడైన సంతోష్ 'నాగ పున్నమి' (2016), 'కోయ భాషా నిఘంటువు' (2018), 'కోయలిపి' (2019), పుస్తకాలు వెలువరించగా, పరిశోధక విద్యార్థి అరుణ్ 'ఆదివాసి జీవన విధ్వంసం' (2018), 'సమ్మక్క సారలమ్మ పూర్వ చరిత్ర' (2020) అనే ప్రామాణిక పుస్తకాలు రాసి మేడారం సమ్మక్క సారక్కల అసలు చరిత్ర ఆధారాలతో అందించే కృషి చేస్తున్నారు.మొదట్లో గిరిజనేతరులు రాసిన గిరిజన సాహిత్యం నిండా గిరిజనులపై జరిగిన దోపిడీలు అవమానాలు పోరాటలే కనిపిస్తాయి,

# గృహ వినియోగానికి కొరత లేదు

గ్యాస్ సరఫరా అంశంపై మంత్రులతో మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితిని మంత్రి పయ్యావుల కేశవ్ ముఖ్యమంత్రికి వివరించారు. గ్యాస్ సరఫరా అంశంపై ఏర్పాటైన మంత్రుల సబ్ కమిటీ రాష్ట్ర ప్రభుత్వం పరంగా ఏం చేయాలో, ఎంత చేయాలో అంతా చేయాలని సీఎం సూచించారు. కేంద్రంతో సమన్వయం చేసుకుని అన్ని ఎఫర్ట్స్ పెట్టి సమస్య లేకుండా ప్రయత్నం ఏర్పాటు చెయ్యాలని ఆదేశించారు. హోటళ్లు సహా భాగస్వామ్య పక్షాలతో మాట్లాడి, వాస్తవ పరిస్థితికి అనుగుణంగా ప్రణాళిక రూపొందించాలని మంత్రులకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. గ్యాస్ సరఫరా విషయంలో పరిస్థితులను కేంద్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోందని మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. రాష్ట్రంలో ప్రత్యామ్నాయ మార్గాలవైపు కూడా దృష్టి సారించి ముందుకెళ్తున్నట్లు చెప్పారు. గ్యాస్ సరఫరా అంశంపై మంత్రులు పయ్యావుల, అచ్చెన్నాయుడులు అధికారులతో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. గ్యాస్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. సరఫరా అంతరాయం లేదు గ్యాస్ సరఫరా అంశంపై మంత్రులు పయ్యావుల, అచ్చెన్న చర్చించారు. దీనిలో పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారులు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం పరంగా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు మంత్రులు దిశానిర్దేశం చేశారు. కేంద్రంతో సమన్వయం చేసుకుంటూ రాష్ట్రంలో ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. వాస్తవ పరిస్థితికి అనుగుణంగా ప్రణాళిక రూపకల్పనపై ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. గ్యాస్ కృత్రిమ కొరత సృష్టించి ప్రజల్ని ఆందోళనకు గురిచేసే వారిపై కఠిన చర్యలు తీసుకునే అంశంపైనా ప్రధానంగా చర్చించారు. రాష్ట్రంలో ఈనెల 12 నాటికి ఎల్పీజీ నిల్వలు 17,962 మెట్రిక్ టన్నులు ఉంది. ఎల్పీజీ బాట్లింగ్ ప్లాంట్లలో ఎక్కడా సరఫరా అంతరాయం లేదని అధికారులు వివరించారు.అందరూ సహకరించాలి-మంత్రి పయ్యావుల కేశవ్ ప్రజలకు ఎక్కడా ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామని, అందరూ సహకరించాలని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. ఆందోళనతో ఎక్కువమంది గ్యాస్ సిలిండర్లు బుక్ చేస్తున్నారు. కుటుంబ అవసరాలకు ఏమాత్రం లోటు లేకుండా చేయడానికే మా తొలి ప్రాధాన్యమన్నారు. పైప్డ్ గ్యాస్ కంపెనీలతోనూ సమావేశమవుతాం. సిలిండర్ బుకింగ్ ఆన్లైన్లోనే ఉండాలని స్పష్టం చేశాం. సిలిండర్ కావాలంటే ఓటీపీ ఉంటేనే ఇస్తారు. బ్లాక్మార్కెటింగ్కు తరలిపోకుండా ఓటీపీ పద్ధతిలోనే సిలిండర్ ఇస్తారు. బ్లాక్ మార్కెటింగ్కు పాల్పడినట్లు తేలితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. గ్యాస్ కొరత తలెత్తదు : ఎంపీ కేశినేని శివనాథ్గ్యాస్ సిలిండర్ల విషయంలో ప్రజలు ఆందోళన చెందాల్సిన పని లేదని ఎంపీ కేశినేని శివనాథ్ స్పష్టం చేశారు. గృహ వినియోగానికి గ్యాస్ సిలిండర్ల కొరత లేదని ఆయన తెలిపారు. బ్లాక్ మార్కెట్లో గ్యాస్ సిలిండర్లు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కేశినేని హెచ్చరించారు. ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు గ్యాస్ సిలిండర్ల పంపిణీ విషయాన్ని నిరంతరం పర్యవేక్షిస్తున్నారన్నారు. దేశంలో గృహ వినియోగానికి ఎక్కడా కూడా గ్యాస్ కొరత తలెత్తదని ఎంపీ కేశినేని శివనాథ్ స్పష్టం చేశారు.

# గచ్చిబౌలిలో ఘనంగా ముగిసిన మహిళల హాకీ వరల్డ్ క్వాలిఫయింగ్ పోటీలు

హైదరాబాద్ నగరం మరోసారి అంతర్జాతీయ క్రీడా వేదికగా నిలిచింది. నగరంలోని గచ్చిబౌలి హాకీ స్టేడియం వేదికగా నిర్వహించిన మహిళల హాకీ వరల్డ్ క్వాలిఫయింగ్ పోటీలు క్రీడా ప్రపంచాన్ని ఆకట్టుకుంటూ విజయవంతంగా ముగిశాయి. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఈ పోటీలు కేవలం క్రీడలకే పరిమితం కాకుండా, తెలంగాణ ఆతిథ్యం, నిర్వహణ సామర్థ్యం, క్రీడల పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిబద్ధతను ప్రపంచానికి చాటి చెప్పాయి. మార్చి 8న జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరై పోటీలను ఘనంగా ప్రారంభించారు. వివిధ దేశాల నుంచి వచ్చిన క్రీడాకారులు, అధికారులు, ప్రేక్షకులతో స్టేడియం కిక్కిరిసిపోయి పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ప్రారంభ వేడుకలు తెలంగాణ సంస్కృతి, క్రీడా ఉత్సాహం కలగలిపిన ఒక విశేషమైన క్షణంగా నిలిచాయి.ప్రపంచ కప్ అర్హత కోసం పోటీ ఈ క్వాలిఫయింగ్ పోటీలు ప్రపంచ హాకీ క్యాలెండర్లో ఎంతో ప్రాముఖ్యత కలిగినవి. ఆగస్టు 14 నుంచి 30 వరకు నెథర్లండ్స్ మరియు బెల్జియం దేశాల్లో జరగబోయే మహిళల హాకీ ప్రపంచ కప్ పోటీలకు అర్హత సాధించేందుకు ఈ మ్యాచ్లు నిర్వహించబడ్డాయి. ఈ పోటీల్లో భారత్తో పాటు ఆస్ట్రియా, ఇంగ్లాండ్, ఇటలీ, కొరియా, స్కాట్లాండ్, ఉరుగ్వే వేల్స్ వంటి దేశాల జట్లు పాల్గొన్నాయి. ప్రతి మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగుతూ ప్రేక్షకులను ఉర్రూతలూగించింది. ప్రపంచంలోని విభిన్న దేశాల ఆటగాళ్లు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ క్రీడా స్ఫూర్తిని ప్రతిబింబించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాట్లు ఈ పోటీల నిర్వహణలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ అత్యంత శ్రద్ధతో పని చేసింది. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా గచ్చిబౌలి హాకీ స్టేడియంలో ఆధునిక ఆస్ట్రోటర్ఫ్ ఏర్పాటు చేశారు. స్టేడియం పరిసరాలను అంతర్జాతీయ మ్యాచ్లకు అనువుగా అభివృద్ధి చేసి, ప్రేక్షకులకు ఉత్తమ వీక్షణ అనుభూతి కలిగించేలా అన్ని సౌకర్యాలను అందుబాటులోకి తీసుకొచ్చారు. విదేశీ జట్లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా భద్రత, వసతి, రవాణా, వైద్య సేవలు వంటి అన్ని అంశాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్రతి జట్టుకు ప్రత్యేక లైసన్ ఆఫీసర్లను నియమించి వారి అవసరాలను సమన్వయం చేశారు. హాకీ ఇండియా ప్రతినిధులతో కలిసి ప్రతి అంశాన్ని పర్యవేక్షిస్తూ పోటీల నిర్వహణను విజయవంతం చేశారు. హైదరాబాదు విచ్చేసిన క్రీడాకారులు, సాంకేతిక నిపుణులు, అధికారులు తెలంగాణ ఆతిథ్యంపై ప్రశంసలు కురిపించారు. నగర ప్రజల ఆత్మీయత, నిర్వహణలో చూపిన నిబద్ధత తమకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని వారు పేర్కొన్నారు. ఉత్సాహంగా పాల్గొన్న రాష్ట్ర నాయకత్వం ఈ పోటీలకు రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ మద్దతు అందించింది. ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరై క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ముగింపు వేడుకలకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి సీతక్క, మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ భారత క్రికెటర్ మరియు ప్రజాప్రతినిధి మహమ్మద్ అజహరుద్దీన్ తదితరులు కూడా ఈ కార్యక్రమానికి హాజరై క్రీడాకారులను ప్రోత్సహించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు కూడా పెద్ద సంఖ్యలో ఈ పోటీలను వీక్షించారు.ప్రత్యేక ముఖ్య కార్యదర్శులు జయేశ్ రంజన్, సవ్యసాచి ఘోష్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, సింగరేణి సంస్థల సీఎండీ జ్యోతి బుద్ధ ప్రకాష్ డీజీపీ శివధర్ రెడ్డి, సమాచార శాఖ కమిషనర్ ప్రియాంక టీజీఎస్పీడీసీఎల్ సిఎండి జితేష్ వి పాటిల్, సింగరేణి సంస్థల పర్సనల్ ఆఫీసర్ భార్గవ్ పాత్రో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీమతి సృజన తదితరులు హాజరయ్యారు. క్రీడా ప్రముఖులా ఆదరణ ఈ పోటీలకు పలువురు ప్రముఖ క్రీడాకారులు గౌరవ అతిథులుగా హాజరయ్యారు. ట్రిపుల్ ఒలింపియన్, పద్మశ్రీ అవార్డు గ్రహీత ముకేశ్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొని యువ క్రీడాకారులను ప్రోత్సహించారు. తెలంగాణకు చెందిన మహిళా క్రీడాకారిణులు నిధి కుల్లర్, ఎండల సౌందర్య, అర్జున అవార్డు గ్రహీతలు ఇషా సింగ్, దీప్తి జీవన్ జీ, అథ్లెట్ సత్తి గీత వంటి క్రీడా ప్రముఖులు ఈ పోటీలకు హాజరయ్యారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి పలువురు మాజీ హాకీ క్రీడాకారులు కూడా స్టేడియానికి విచ్చేసి మ్యాచ్లను వీక్షించారు. ప్రేక్షకులతో కళకళలాడిన స్టేడియం ఈ పోటీలకు ప్రేక్షకుల స్పందన విశేషంగా కనిపించింది. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చేపట్టిన విస్తృత ప్రచారం వల్ల యువత పెద్ద సంఖ్యలో స్టేడియానికి తరలి వచ్చారు. హాకీ మ్యాచ్లకు టికెట్లు పెద్ద ఎత్తున అమ్ముడుపోవడం ఈ క్రీడకు ఉన్న ఆదరణను తెలియజేసింది. ఆన్లైన్ టికెట్ వ్యవస్థ ద్వారా ప్రేక్షకులు సులభంగా టికెట్లు కొనుగోలు చేసి మ్యాచ్లను వీక్షించారు. మ్యాచ్ల మధ్య విరామ సమయంలో నిర్వహించిన లేజర్ షో, సంగీత కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించాయి. దీంతో స్టేడియం మొత్తం ఒక క్రీడా ఉత్సవంలా మారింది.తెలంగాణ క్రీడా రంగానికి కొత్త మైలురాయి ఈ పోటీల విజయవంతమైన నిర్వహణకు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సోనీ బాలాదేవి నేతృత్వంలో స్పోర్ట్స్ అథారిటీ అధికారులు, హాకీ ఇండియా ప్రతినిధులు మరియు అంతర్జాతీయ హాకీ సమాఖ్య అయిన ఇంటర్నేషనల్ హాకీ ఫెడరేషన్ (ఖీశఎ) మధ్య ఉన్న సమన్వయం కీలకంగా నిలిచింది. అంతర్జాతీయ ప్రమాణాలతో పోటీలను నిర్వహించడం ద్వారా తెలంగాణ రాష్ట్రం క్రీడా రంగంలో తన సామర్థ్యాన్ని మరోసారి నిరూపించింది. భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ క్రీడా పోటీలకు హైదరాబాద్ కేంద్రంగా మారే అవకాశాలు ఉన్నాయని క్రీడా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.గచ్చిబౌలిలో జరిగిన మహిళల హాకీ వరల్డ్ క్వాలిఫయింగ్ పోటీలు తెలంగాణ క్రీడా చరిత్రలో ఒక ప్రత్యేక అధ్యాయంగా నిలిచాయి. ఈ పోటీల ద్వారా రాష్ట్రం క్రీడల అభివృద్ధికి ఎంత ప్రాధాన్యం ఇస్తోందో ప్రపంచానికి తెలిసింది. క్రీడాకారుల ప్రతిభ, ప్రేక్షకుల ఉత్సాహం, ప్రభుత్వ సహకారంకలిసి ఈ పోటీలను ఒక విశేషమైన క్రీడా పండుగగా మార్చాయి. భవిష్యత్తులో కూడా ఇటువంటి అంతర్జాతీయ పోటీలు హైదరాబాద్ లో మరింతగా నిర్వహించబడాలని క్రీడాభిమానులు ఆశిస్తున్నారు.

# మెట్ల దారిన.. మొక్కుల దేవుని చెంతకు!

పాల్వంచ లో ఆధ్యాత్మిక క్షేత్రం శ్రీనివాసగిరి భక్తుల కోలాహలంతో నిండిపోయింది. కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం నిర్వహించిన తిరుకళ్యాణ మహోత్సవం కనులపండువగా జరిగింది. కొండపై వేద పండితుల మంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి కల్యాణ వేడుక అత్యంత వైభవంగా సాగింది. ఈ పుణ్యకార్యంలో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన భార్య మాధురితో కలిసి పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. శాఖల ఈ వేడుకలో అందరినీ ఆకట్టుకున్న ప్రధానాంశం మంత్రి పొంగులేటి దంపతుల రాక కాగా, ఆయన సామాన్యుడిలా భక్తుల 1,600 మెట్లను కాలినడకన ఎక్కుతూ గిరిశిఖరానికి చేరుకున్నారు. దారి పొడవునా గోవింద నామస్మరణ చేస్తూ, తనను పలకరించిన భక్తులకు చిరునవ్వుతో సమాధానమిస్తూ ముందుకు సాగారు. దేవుని దగ్గర అందరూ సమానమే అని ఆయన చాటిచెప్పారు.లోక కల్యాణం కోసం 'సిరి' కల్యాణం..ఆలయానికి చేరుకున్న మంత్రి దంపతులకు ఆలయ కమిటీ ఘనస్వాగతం పలికారు. స్వామివారికి మంత్రి దంపతులు పట్టువస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జరిగిన కళ్యాణ వేడుకను భక్తిశ్రద్ధలతో వీక్షించారు. పండితులు వారికి ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందజేశారు.పర్యాటక ప్రాంతంగా శ్రీనివాసగిరి..దర్శనం తర్వాత మంత్రి మాట్లాడుతూ.. "ప్రకృతి ఒడిలో ఉన్న శ్రీనివాసగిరిని దర్శించుకోవడం నా అదృష్టం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అటవీ శాఖ అధికారుల సహకారంతో ఈ క్షేత్రాన్ని గొప్ప 'ఎకో టూరిజం' (ప్రకృతి పర్యాటక కేంద్రంగా



తీర్చిదిద్దుతాం. భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తాం" అని చెప్పారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆ స్వామిని వేడుకున్నట్లు తెలిపారు.

# కరీంనగర్ మేయర్ పొట్టి శ్రీరాములు కు ఘనంగా నివాళులర్పించారు

మేకార్తి దినపత్రిక కరీంనగర్ టౌన్ రిపోర్టర్, మంద జయ ప్రకాష్ రెడ్డి.

మార్చి 16 పొట్టి శ్రీరాములు కు ఘనంగా నివాళులు మహనీయులను ఆదర్శం గా తీసుకోవాలి మేయర్ శ్రీనివాస్ ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, గాంధీయా వాది అమరజీవి పొట్టి శ్రీరాములు 125 జయంతి వేడుకలు కరీంనగర్ లో :16 మార్చ్ సోమవారం రోజు ఉదయం పొట్టి శ్రీరాములు కాంశ్య విగ్రహం వద్ద ఘనంగా, పట్టణ ఆర్య వైశ్య సంఘం మరియు పొట్టి శ్రీరాములు ఫౌండేషన్ సభ్యులు నిర్వహించారు కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ ముఖ్య అతిథులు పాల్గొని విగ్రహం నకు పూలమాల వేసి ప్రశాంగించారు పొట్టి శ్రీరాములు 58 రోజుల ఆమరణ దీక్ష ద్వారా ప్రాణ త్యాగం చేసి ఉమ్మడి మద్రాస్ రాష్ట్రము లోని తెలుగు మాట్లాడే వారికీ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించిన మహనీయులని పెరకున్నారు అయన త్యాగం వలన ఆంధ్ర రాష్ట్ర ము తో దేశంలో భాష ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పాటు ఐయ్యాయని చెప్పారు మహాత్మా గాంధీ పిలుపు మేరకు రైల్వే ఉద్యోగం వదలి గాంధీ తో పాటు స్వాతంత్ర్య ఉద్యమం లో పాల్గొన్నారు ఉప్పు సత్యాగ్రహం, దండి యాత్ర సభర్మతి ఆశ్రమం లో సేవలందించి పలు మార్లు జైలు జీవితం అనభవించారు నెల్లూరు లో హరిజనులకు దేవాలయం ప్రవేశం కల్పించుటకు నిరీసన దీక్ష చేసి విజయం సాధించారు వారితో సహపంక్తి



భోజనాలు చేసారు గాంధీ గారితో ప్రశంస లు నిజమైన గాంధీయా జీవితం సాగించిన ఆయనను ఆదర్శం తీసుకోవాలి అని కోరారు విగ్రహం వద్ద అభివృద్ధి పనులు చేస్తాను అని తెలియ జేశారు ఈ కార్యక్రమం లో ప్రత్యేక ఆహ్వానితు లు గా కార్పొరేటర్ బండారు రమణ రెడ్డి పాల్గొన్నారు నగనూర్ రాజేందర్, ఉప్పల రామేశం నిర్వహణ జరిగిన ఈ వేడుకలు వివిధ సంఘాల నాయకులు చిదుర సురేష్, కన్న కృష్ణ, గుండ చంద్రమౌళి, రాచమళ్ళ ఆంజనేయులు, బండ సత్తయ్య, రావికంటి భాగ్య లక్ష్మి వాసవి క్లబ్ కాపుల్స్ కరీంనగర్ అధ్యక్షుడు జిల్లా జగదీష్ బొడ్ల శ్రీ రాములు దేవిశెట్టి నవీన్ బీజేపీ నాయకులు కుమార్మొదలగు వారు పాల్గొన్నారు.

# పొన్నం అశోక్ గౌడ్ ఎన్నికకు సిద్దిపేట కాంగ్రెస్ లీగల్ సెల్ సంబరాలు

మేకార్తి దినపత్రిక మార్చి 16 సిద్దిపేట మండల రిపోర్టర్ పోతుల రంజిత్ కుమార్






తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యునిగా పొన్నం అశోక్ గౌడ్ ఎన్నికైన సందర్భంగా సిద్దిపేట కోర్టు ఆవరణలో సిద్దిపేట జిల్లా బార్ అసోసియేషన్ మరియు సిద్దిపేట జిల్లా డిసిసి లీగల్ సేల్ ఆధ్వర్యంలో న్యాయవాదులు అంత కలిసి బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా సిద్దిపేట డిసిసి లీగల్ సేల్ జనరల్ సెక్రటరీ భైరీ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో మొట్టమొదటి ఘన విజయం సాధించిన పొన్నం అశోక్ గౌడ్ గారే బార్ కౌన్సిల్ చైర్మన్ గా ఎన్నికవుతాడని ఆశాభావం వ్యక్తం చేశారు. అంతేకాక అతని చైర్మెన్ ఎన్నిక రాష్ట్రంలో ఉన్న న్యాయవాదులందరికీ శుభపరిణామం అని మరియు వారి నియామకం రాష్ట్ర ప్రభుత్వానికి న్యాయవాద సమాజానికి మంచి వారధిగా పనిచేస్తుంది అన్నారు. ఇట్టి కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కోర్టు పీపీలు జీవనరెడ్డి, కనకయ్య, ఆత్మారాములు, లీగల్ సెల్ నాయకులు సూర్యకళ, కార్తీక్, నాగరాజు, విజయ్, శివ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గాలికుంటు నివారణ టీకాలు వేయించాలి

**- కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**- గాలికుంటు నివారణ టీకాల ప్రచార రథం ప్రారంభం**

మేకార్తి దినపత్రిక మార్చ్16 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

పశువుల సంరక్షణకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. జాతీయ పశు వ్యాధుల నివారణ కార్యక్రమాన్ని పశు వైద్య, పశు సంవర్ధక శాఖ, జిల్లా అధికార యంత్రాంగం ఆద్వర్యంలో సిద్ధం చేసిన ప్రచార రథాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం కలెక్టర్






ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. పశువుల పెంపకందారులు తమ జీవాల ఆరోగ్య సంరక్షణ, ఆర్థికంగా నష్ట పోకూడదనే



ఉద్దేశంతో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ప్రభుత్వం ఉచితంగా వేయిస్తుందని పేర్కొన్నారు. పెంపకందారులు ముందస్తుగా టీకాలు వేయించి.. రోగాల బారి నుంచి జీవాలను రక్షించాలని సూచించారు. అన్ని పాడి పశువులు, నాలుగు నెలల వయసు దాటిన ఎద్దులు, దూడలకు పశువుల పకందారులు, రైతులు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని, పశు వైద్య డాక్టర్లు, సిబ్బంది 26 టీమ్ లుగా ఏర్పడి వచ్చే నెల ఏప్రిల్ 9వ తేదీ వరకు టీకాలు వేస్తారని తెలిపారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో ప్రచార రథంతో అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, పశు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

**- తహశీల్దార్ కి వినతి పత్రం అందజేసిన భారతీయ జనతా పార్టీ నాయకులు**





రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట అర్ధ నగ్న నిరసన తెలిపిన భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్ర రావు మరియు రాష్ట్ర పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు మండల అధ్యక్షులు సౌల్ల క్రాంతికుమార్ ఆధ్వర్యంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ అర్ధ నగ్న ప్రదర్శన తో ఎమ్మార్వో కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి,మండల ప్రధానకార్యదర్శి ఎదునూరి గోపికృష్ణ, జిల్లా నాయకులు ఏళ్ల గిరిధర్ రెడ్డి,పోతుగల్ ఉపసర్పంచ్ కోల కృష్ణ,చిట్టినేని శ్రీనివాస్ రావు, చిగురు వెంకన్న,మహేష్,గూడ బాల్ రెడ్డి,మీస స్వామి,అనిల్, దీటి సత్యం, సత్యం రెడ్డి,వార్డు మెంబర్ వేణు గోపాల్, శ్రీనివాస్ రెడ్డి,పెద్దురి శ్రావణ్,కర్ణాకర్,వెంకటేష్ బీజేపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఊరూరా ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం.

**- రెవెన్యూ డివిజన్ సాధించి తీరుతాం.**
**- చేర్యాల రెవెన్యూ డివిజన్ జేఏసీ కమిటీల ప్రకటన.**
**- జేఏసీ చైర్మన్ డా. ఆర్. పరమేశ్వర్.**

మేకార్తి దినపత్రిక మార్చి 16 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

చేర్యాల రెవెన్యూ డివిజన్ ఉద్యమాన్ని ఊరూరా ఉధృతం చేయడానికి కమిటీలు ప్రకటిస్తున్నామని జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగళ్ళ పరమేశ్వర్ తెలిపారు. చేర్యాల మండల కేంద్రంలో జేఏసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిటీలను ప్రకటించారు. రాజకీయ వ్యవహారాల సంప్రదింపుల కమిటీ సమన్వయకర్తలుగా అందె బీరయ్య ఫార్వర్డ్ బ్లాక్, అందె అశోక్ సీపీఐ, బస్వగళ్ల సిద్దయ్య బీఎస్పీ కుల సంఘాలు ప్రజా సంఘాల సమన్వయకర్తలుగా బుట్టి సత్యనారాయణ మాల మహానాడు, గడిపే బాలనర్సయ్య ఎమ్మార్పీఎస్, అంబాల రాము గౌడ సంఘం, రిటైర్డ్ ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాల సమన్వయకర్తలుగా పిల్లి చంద్రం, పోలోజు వెంకటాద్రి, కరెడ్ల రాజిరెడ్డి, ఎక్కలదేవి సుధాకర్, రైతు సంఘాల సమన్వయకర్తలుగా ఈరి భూమయ్య,



కత్తుల భాస్కర్ రెడ్డి, నంగి కనకయ్య, పిల్లి రవి, విద్యార్థి, యువజన సంఘాల సమన్వయకర్తలుగా రామగళ్ల నరేష్, చందా శ్రీకాంత్ ప్రవేట్ విద్యాసంస్థల సమన్యాయకర్తలుగా తౌట రామాంజనేయులు, ఎండి అక్బర్, దేవేందర్ రెడ్డి మహిళా సంఘాల సమన్వయకర్తలుగా పొన్నబోయిన మమత, సుంకోజు రజిత, లైట్ మోటార్ యూనియన్ పచ్చిమడ్ల మహేందర్, పాక బాలయ్య, ఆర్ఎంపీల సమన్వయకర్తలుగా నరసింహారెడ్డి చేర్యాల, రమేష్ మద్దూరు, కనకయ్య వీరన్నపేట, కనకయ్య కడవేరుగు క్రైస్తవ అసోసియేషన్ సమన్వయకర్తలుగా తెట్టె బావి డేవిడ్, మోజెస్, ఎర్రగుంట్ల ప్రభాకర్ లను ఎన్నిక చేశారు. త్వరలో మండల కమిటీలు ప్రకటించనున్నట్లు తెలిపారు. సమావేశంలో నియోజకవర్గ జేఏసీ నేతలు అందె అశోక్, అందె బీరయ్య, బుట్టి సత్యనారాయణ, గడిపే బాలనర్సయ్య, పోలోజు వెంకటాద్రి, ఆత్మకూరి హరిక్రిష్ణ, తదితరులు ఉన్నారు.

# R. G. N మానవహక్కుల మరియు అవినీతి నిరోధక సంస్థ నూతన కార్యాలయం ప్రారంభం

మే కార్తి దినపత్రిక నిజామాబాద్ జిల్లా ఇన్చార్జ్ కె నగేష్.



ఆర్ జి ఎన్ మానవ హక్కుల మరియు అవినీతి నిరోధక సంస్థ నేషనల్ చైర్మన్ మరియు ఫౌండర్ శ్రీ దేవానంద్ నాయుడు గారు ఆదేశాల మేరకు నిజామాబాద్ జిల్లా కమ్మర్పల్లిలో నూతన కార్యాలయం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యాలయం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కమ్మర్పల్లి మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గౌరవనీయులు అనిల్ రెడ్డి గారి చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరిగింది ఈ కార్యాలయం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా మార్కెట్ కమిటీ చైర్మన్ గారు వి డి సి గ్రామ కమిటీ పెద్దలు హ్యూమన్ రైట్స్ సభ్యులు స్టేట్ సెక్రెటరీ మహిపాల్ గారు నిజామాబాద్ జిల్లా ప్రెసిడెంట్ సామ కిషన్ మరియు వైస్ ప్రెసిడెంట్ కరణం నగేష్ మరియు నిజామాబాద్ జిల్లా ఇన్చార్జ్ ఆడెల్లి కార్తీక్ కమ్మర్పల్లి మండల ప్రెసిడెంట్ పూజారి శంకర్ ప్రెసిడెంట్ సురేష్ రాజారామ్ సుదర్శన్ మరియు ముసల మంగమ్మ ఇతర సభ్యులు మరియు పెద్దలు ఈ కార్యాలయం ప్రారంభోత్సవానికి విచ్చేసినారు

# ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన

**- నిరసన కార్యక్రమానికి హాజరైన వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు న్యాత నవీన్**

మేకార్తి దినపత్రిక, మార్చ్ ప్రతినిధి

రాహుల్ గాంధీ పిలుపు మేరకు, ఇండియన్ యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఉదయభాను చిబ్ పిలుపు మేరకు, తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిరెడ్డి శివ చరణ్ రెడ్డి ఆదేశాల మేరకు, వేములవాడ నియోజకవర్గం శాసనసభ్యులు రాష్ట్ర విప్ ఆది శీనన్న నాయకత్వంలో ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద నిరసన కార్యక్రమంలో పాల్గొన్న వేములవాడ నియోజకవర్గ యువజన కాంగ్రెస్




అధ్యక్షుడు న్యాత నవీన్. న్యాత నవీన్ మాట్లాడుతూ దేశ ప్రజల ప్రయోజనాలను పక్కనపెట్టి నరేంద్ర మోడీ మరియు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మధ్య కుదిరిన వ్యాపార ఒప్పందాలకు నిరసనగా మాట్లాడుతూ, దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసే విధంగా కుదుర్చుకున్న ఈ ఒప్పందాలు రైతులు, యువత, చిన్న వ్యాపారులు మరియు సాధారణ ప్రజల భవిష్యత్తును ప్రమాదంలోకి నెడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. గత కొన్ని రోజులుగా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో శాంతియుతంగా కొనసాగుతున్న ఈ నిరసనలను అణచివేయడానికి జాతీయ అధ్యక్షుడిని అరెస్టు చేసి జైలుకు పంపించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని, ఇది ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని తీవ్రంగా ఖండించారు. ప్రజల గొంతును నొక్కివేయాలనే ప్రయత్నాలు కొనసాగితే ప్రజలే తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగ హక్కుల సాధన మరియు దేశ ఆర్థిక స్వావలంబన కోసం యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో రాహుల్ గాంధీ గారిని దేశ ప్రధానమంత్రిగా చేయడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి యువకుడు కంకణబద్ధుడై పనిచేస్తాడని, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాల సాధన కోసం గ్రామ స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు పోరాటం కొనసాగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కౌడగని వెంకటేష్ ,తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు అలాగే అన్ని రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కంకర వేశారు రోడ్డు మరిచరు...

మేకార్తి దినపత్రిక మార్చి 16 గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లో ని మల్లారెడ్డిపేట గంభీరావుపేట ప్రధాన రహదారి గుంతలను పూడ్చుడానికి కంకర వేశారు. కానీ నెలలు గడుస్తున్న రోడ్డు మరమ్మతులు మాత్రం అధికారులు మరిచారు దీనివల్ల రాత్రి వేళల టూ వీలర్స్ పైన వచ్చేవారు చాలామందికి యాక్సిడెంట్లు అవుతున్నాయి కానీ ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకోవడం లేదని ఇకనైనా పూర్తి చేయాలని మల్లారెడ్డిపేట బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు పత్యం ఆంజనేయులు డిమాండ్ చేశారు

# గృహప్రవేశ వేడుకలో షాకింగ్ ఘటన ఫోటో దిగుతుండగా మహిళ కుప్పకూలి మృతి

మేకార్తి దినపత్రిక, మార్చ్ ప్రతినిధి

ఖమ్మం జిల్లా: గృహప్రవేశ వేడుకలో విషాద ఘటన చోటుచేసుకుంది. నగరంలోని 3 టౌన్ ప్రాంతానికి చెందిన బొమ్మ సుస్మిత తన బంధువులకు చెందిన గృహప్రవేశ వేడుకకు హాజరయ్యింది. వేడుకలో కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి ఫోటోలు దిగుతున్న సమయంలో ఆమెకు అకస్మాత్తుగా గుండెపోటు వచ్చింది. ఫోటోకు పోజ్ ఇస్తుండగా ఒక్కసారిగా కుప్పకూలిపోవడంతో అక్కడున్న వారు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. వెంటనే ఆమెను సమీప ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు, బంధువులు విషాదంలో మునిగిపోయారు. గృహప్రవేశ వేడుకలో జరిగిన ఈ ఆకస్మిక ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్గా మారింది.



# చలి వేంద్రం ప్రారంభోత్సవం చేసిన బెంద్రం.తిరుపతి రెడ్డి

మేకార్తి దినపత్రిక, మార్చ్ 16 ఇల్లంతకుంట మండల రిపోర్టర్ ఎల్ రాజు



రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో బస్టాండ్ పక్కన బి టి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రజలకు చల్లని త్రాగు నీరు అందించే చలివేంద్రం ప్రారంభోత్సవం చేస్తూ బెంద్రం. తిరుపతి రెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాట్లాడాతూ.. ఇల్లంతకుంట మండలానికి వివిధ గ్రామాల నుండి వచ్చే ప్రజలకు వేసవి కాలంలో దప్పికతో ఇబ్బందులు పడొద్దని ప్రజలకు చల్లని సురక్షిత మినరల్ త్రాగు నీరు ప్రతి ఏటా బస్టాండ్ ఆవరణలో 16 సంవత్సరాలనుండి చలివేంద్రం పెట్టి జలప్రసాదం అందిచటం చాలా సంతోషంగా ఉందన్నారు, నా ప్రజలకు ఎల్లపుడు ఫౌండేషన్ సేవలాందిస్తూనే ఉంటుందన్నారు. ఈ జల సేవా కార్యక్రమంలో బొల్లారం.ప్రసన్న కుమార్, ఎర్రోజు . సంతోష్, సాదుల.నిరంజన్, బోయిని.రంజిత్, బొల్లం.రాంసాగర్, గజ్జల.శ్రీనివాస్, అంతగిరి.అనిల్, ఎల్లేంకి.శ్రీనివాస్, పయ్యావుల.నవీన్, సందవేని.శేఖర్, కట్నపెల్లి.రవీందర్ రెడ్డి, భూమల్ల.ప్రశాంత్ , అంతగిరి. సురేష్, బొంగొని.శ్రీనివాస్, జక్కుల. శ్రీనివాస్, గుంటి.మహేష్ , అకుల.రాజమల్లు, రమణారెడ్డి, వేణు రమేష్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల పోస్టర్ ఆవిష్కరణ

- ఐడీఓసీ లో ఆవిష్కరించిన కలెక్టర్

మేకార్తి దినపత్రిక మార్చి - 16 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి



అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వివిధ కోర్సులతో రూపొందించిన పోస్టర్లను కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆవిష్కరించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీ ఎస్ సీ, బీ కాం, బీఏ తదితర కోర్సుల వివరాలతో సిద్ధం చేసిన పోస్టర్లను కలెక్టర్ గరిమ అగ్రవాల్, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులతో కలిసి విడుదల చేశారు. త్వరలో దోస్త్ వెబ్ సైట్ ద్వారా అడ్మిషన్లు పొందాలని, ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోర్సులు, సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు.కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిరిసిల్ల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టి శంకర్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ లావణ్య, అడ్మిషన్ ఇంచార్జి జి శ్రీధర్ రావు, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఏ ప్రసాద్, ఐ క్యూ ఏ సీ కోఆర్డినేటర్ డాక్టర్ శోభారాణి, డాక్టర్ కృష్ణ ప్రసాద్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ ఫిజిక్స్, డాక్టర్ కే శారద అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ తెలుగు, డాక్టర్ కే వై కరుణ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ కెమిస్ట్రీ, ఆఫీస్ ఇంచార్జి గోపికృష్ణ, రమేష్ కుమార్ శర్మ తదితరులు పాల్గొన్నారు

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక పక్కాగా అమలు చేయాలి

- లక్ష్యం ప్రకారం ముందుకు వెళ్లాలి
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై సమీక్ష

మెకార్తి దినపత్రిక మార్చి - 16 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 6వ తేదీ నుంచి జూన్ 12 వ తేదీ వరకు 99 రోజుల పాటు ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక పై సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులు, మండల అధికారులతో కలెక్టర్ సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, లిప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలిలో భాగంగా జిల్లా అధికారి తమకు ప్రభుత్వం నుంచి వచ్చిన ఆదేశాలకు అనుగుణంగా పథకాలు అమలు చేయాలని, లక్ష్యం ప్రకారం ముందుకు వెళ్లాలని ఆదేశించారు. మహిళా సంఘాల భవనాలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలని, ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని సూచించారు. ఈ మేరకు ఆయా శాఖల అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు. తమ పరిధిలోని అన్ని అంశాలపై యాక్షన్ ప్లాన్ అమలు చేసి విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు.సమావేశంలో ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి గ్రామపంచాయతీ లో పాలకవర్గ సమావేశం

మేకార్తి దినపత్రిక మార్చి 16 గంభీరావుపేట మండల రిపోర్టర్





రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ నాగపురి బాలరాజు గౌడ్ ఆధ్వర్యంలో గ్రామంలోని సమస్యల గురించి ఉప సర్పంచ్ మరియు పాలకవర్గంతో సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో వార్డ్ సభ్యులు తమ తమ వార్డులో ఉన్న సమస్యలను సర్పంచుకు వివరించారు సర్పంచ్ త్వరలోనే ఈ సమస్యలను తీర్థానని మరియు ముఖ్యంగా నీటి సమస్యను తీర్చడానికి అత్యవసరంగా నీటిని ట్యాంకర్ ద్వారాఏర్పాటు చేస్తాననిగ్రామ సర్పంచ్ నాగపూర్ బాలరాజు గౌడ్ అన్నారు ఈ సమావేశంలో ఉప సర్పంచ్ వార్డు సభ్యులు పాల్గొన్నారు

# తెలుగు సాహిత్యముపై సృజనాత్మక కార్యశాల

మేకార్తి దినపత్రిక మార్చి 16 గంభీరావుపేట మండల రిపోర్టర్





రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో కథ, కవిత, ఆత్మకథ, సంభాషణ, వ్యాసం, పాటలపై సృజనాత్మక సాహిత్య కార్యశాలను తెలంగాణ సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో, శాంత-వసంత ట్రస్టు సౌజన్యంతో, రిటైర్డ్ తెలుగు ఉపాధ్యాయులు గరిపెల్లి అశోక్ గారు స్థానిక కేజీ టూ పీజీ పాఠశాలలో ఆరు నుండి పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీవిద్యార్థులకు కార్యశాలను నిర్వహించి, వివిధ ప్రక్రియల సృజనాత్మక విధానం మరియు మెలుకువలను హృద్యంగా తేలికగా నేర్పించినారు. ఆంగ్ల భాష ఆధిపత్యమైన ఈ రోజుల్లో అమ్మ భాషలోని మాధుర్యాలను నేటి బాల్యానికి ఒంటబట్టించుకుంటే, భావి తరాలకు అదే మాధుర్యాలను అలవోకగా అందించుకోవచ్చని ఈ సందర్భంగా అశోక్ గారు చెప్పినారు. అనంతరం కార్యశాల కర్త అయిన గరిపెల్లి అశోక్ గారిని బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంచికట్ల శ్రీనివాస్ గారు ఘనంగా సన్మానించి,ఉద్యోగ విరమణ అనంతరం ఈ గొప్ప కార్యక్రమాన్ని భుజాలకు ఎత్తుకున్న అశోక్ గారు చాలా అభినందనీయులు అనీ ప్రశంసించారు. ఈ కార్యశాలలో పాల్గొన్న విద్యార్థినీవిద్యార్థులకు అభినందన పత్రాలను అందించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో బాలుర బాలికల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మంచికట్ల శ్రీనివాస్, కాయిత పద్మాదేవి మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.ఇట్టి కార్యక్రమానికి సమన్వయ కర్తలుగా ముత్యపు కాంతి శివకుమార్ స్వామి, మీర్యాల్కర్ శివకుమార్ వ్యవహరించారు. 74మంది విద్యార్థులు పాల్గొన్న ఈ కార్యశాలలో1.వేప చింత మామిడి ఉగాది.,2.వృద్ధులపై అభిమానం.,3.తరగతి మిత్రుల సహాయం.,4.అమ్మాయి ధైర్యం.,5.బిచ్చగాడి దయా గుణం., 6. కుక్కకు గాయం.,7.తాత ఆకలి అనే కథలను అప్పటికప్పుడు కార్యశాల ద్వారా రాసి తమ కౌశలాన్ని ప్రదర్శించారు. విద్యార్థులను కార్యాల తరుపున అభినందించారు.

# గ్రామ సర్పంచ్ పాలకవర్గం సిబ్బందికి సాల్వలతో సన్మానం చేసిన సురభి వెంకట్రావు

- బదనకల్ గ్రామానికి చెందిన సురభి వెంకట్రావు బదనకల్ గ్రామ సర్పంచ్ పాలకవర్గం గ్రామ సిబ్బందికి శాలువాలతో సన్మానం



మేకార్తి దినపత్రిక, మార్చు 16 ముస్తాబాద్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల బదనకల్ గ్రామానికి చెందిన సురభి వెంకట్రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ ,సర్పంచ్ గా గెలుపొందిన తర్వాత మూడు నెలల కాల వ్యవధిలో సర్పంచ్ మరియు పాలకవర్గం గ్రామంలో ఉన్న సమస్యలను సిబ్బందికి తెలుపుతూ ప్రజల అవసరాన్ని గుర్తించి పనులు వెంట వెంటనే పూర్తి చేస్తూ ప్రజల మన్ననాలు అందుకుంటున్నారని వీరి సేవలను కొనియాడినారు. వీరికి గ్రామ తరపున నా వంతు ఏ విధంగా సహాయం కావాల్సిన తప్పకుండా చేస్తానని అలాగే గ్రామ ప్రజలకు మీ సేవలు అందించి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపి ఉత్తమ గ్రామంగా తీర్చిదిద్దడానికి మీరు చేస్తున్న ప్రయత్నాలకు మా వంతు సహాయం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిగురు నరేష్ తుపాకుల రవి గౌడ్ మా రెడ్డి వెంకట్ రెడ్డి యాదగిరి గౌడ్ శరత్ గౌడ్ శ్రీనివాస్ సౌమ్య అనూష కనుక లక్ష్మీ వార్డు మెంబర్లు మరియు గ్రామ సిబ్బంది సీనియర్ నాయకులు కొమ్మట వెంకటయ్య కొమ్మాట పోచయ్య వేణుగోపాలరావు బెరుగు నవీన్ తదితరులు పాల్గొని శాలువాతో సత్కరించడం జరిగింది

# జనగామ ఎమ్మెల్యే కి వినతి పత్రం.

మేకార్తి దినపత్రిక మార్చి 16 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



చేర్యాల పట్టణ కేంద్రంలో జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి ని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ టీఎస్జీవోస్ తరపున చేర్యాల ప్రాజెక్టు నుండి అంగన్వాడీ టీచర్స్ కలవడం జరిగింది. ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాలలో భాగంగా అంగన్వాడీ టీచర్లను ప్రీ ప్రైమరీ టీచర్లుగా తీసుకొని కనీస వేతనం 26,000 ఇప్పించాలని ప్రీ ప్రైమరీ ని అంగన్వాడీ కేంద్రాల ద్వారానే నడిచేటట్లు చూడాలని రిటైర్మెంట్ ఇచ్చిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ మరియు పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని ఆరోగ్య లక్ష్మి బిల్స్ పెరిగిన ధరలకు అనుగుణంగా ఇప్పించాలని అంగన్వాడీ టీచర్లకు ఇతర శాఖల పనులు ముఖ్యంగా బిఎల్ఓ లాంటి పనులు అప్పగించకుండా చూడాలని ఎన్ హెచ్ టి ఎస్ యాప్ మరియు పోషన్ ట్రాకర్ ఆప్ లు వంటి సమస్యలు ఖాళీగా ఉన్న టీచరు, ఆయా పోస్టులను వెంటనే భర్తీ చేయాలని,అలాగే ఆన్లైన్ రిపోర్టులు చేయడానికి చాలా ఇబ్బందిగా ఉన్నందున కొత్త మొబైల్స్ ఇప్పించాలని ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రభుత్వ పాఠశాలల మాదిరిగా అంగన్వాడి కేంద్రాలకు మార్చి 15వ తేదీ నుండి ఒంటిపూట బడులు ఉండే విధంగా చూడాలని మే నెలలో మొత్తం టేక్ హోమ్ రేషన్ కి అనుమతిని ఇస్తూ సెలవులు మంజూరు చేయాలని ఇలా సమస్యల మీద అన్ని అసెంబ్లీలో మా తరపున ఎమ్మెల్యే ని మాట్లాడాలని కోరడం జరిగింది.. ఈ కార్యక్రమంలో టిఎస్జీవో అంగన్వాడీ టీచర్స్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షురాలు తాటిపాముల కృష్ణవేణి, చేర్యాల ప్రాజెక్టు అధ్యక్షురాలు అరుణ, ప్రాజెక్టు సలహాదారు శోభ, స్వరూప రాణి రేణుక తదితరులు పాల్గొన్నారు.

# మాట తప్పిన కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం తప్పదు..

- బిజెపి మండల అధ్యక్షుడు కోడే రమేష్ ....

మేకార్తి దినపత్రిక మార్చి 16 గంభీరావుపేట మండల రిపోర్టర్




రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో సోమవారం భారతీయ జనతా పార్టీ గంభీరావుపేట మండల అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో నేడు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మరియు జిల్లా అధ్యక్షులు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన అమలు చేయడంలో వైఫల్యం చెందిందని ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని నేడు గంభీరావుపేట తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి ఎమ్మార్వో గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కోడె రమేశ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వైఫల్యం చెంద్ది ప్రజలను మభ్యపెడుతూ కాలయాపన చేస్తుందని ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ కార్యదర్శిలు దుర్గేష్ యాదవ్ రాజు శక్తి కేంద్రం ఇన్చార్జులు బూత్ అధ్యక్షులు సీనియర్ నాయకులు డాక్టర్ సత్యనారాయణ సర్వోత్తమ్ ఆంజనేయులు దేవయ్య కృష్ణ కాంత్ యాదవ్ శ్రీనివాస్ అంజన్ రావు దేవేందర్ యాదవ్ దేవరాజు రవీందర్ నాయక్ నర్సింలు ఎల్లం రాజు తిరుపతి ప్రశాంత్ రావు మల్లేష్ గౌడ్ శివ చంద్రం యాదవ్ తిరుపతి నవీన్ నాయకులు పాల్గొన్నారు.

# చిరుతను చంపిన కేసులో నిందితులకు రిమాండ్.

మేకార్తి దినపత్రిక, మార్చు ప్రతినిధి




కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలోని దండేపల్లి మండలం తాళ్లపేట రేంజ్ పరిధిలోని ఊట్ల అటవీ ప్రాంతంలో ఇటీవల వేటగాళ్ల ఉచ్చుకి బలైన చిరుతపులి కేసులో ముగ్గురు నిందితులను అటవీశాఖ అధికారులు రిమాండ్? చేశారు. చిరుతను వాహన బైక్ క్లచ్ వైర్లతో ఉచ్చు వేసి చంపి గోర్లతో పాటు ఇతర అవయవాలు తీసుకున్న ఘటనలో ముగ్గురు నిందితులను రిమాండ్ కు తరలించినట్లు తాళ్ల పేట రేంజ్ ఆఫీసర్ సుస్మారావు తెలిపారు .నిందితులు దండేపల్లి మండలంలోని పాత మామిడిపల్లి గ్రామానికి చెందిన మోడితే వెంకటేష్, మోడితే శ్రీనివాస్, వనపర్తి శ్రీకాంత్ లను సోమవారం లక్షెటిపేట కోర్టులో హాజరుపరిచి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగాఆమె మాట్లాడుతూ వన్యప్రాణులకు హాని కలిగించే విధంగా ఎవరు ప్రవర్తించినా ఉపేక్షించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ పోచమల్లు, బీట్ ఆఫీసర్లు నహేరా, సాయికుమార్,కృష్ణ తదితరులు ఉన్నారు.

# బొందల గడ్డను కబ్జా కాకుండా కాపాడండి...

- నాయిబ్రాహ్మణులను కులం పేరుతో దూషించిన వారిపై చట్టరిత్య తీసుకోవాలి...
- కలెక్టరేట్‌లో నాయిబ్రాహ్మణుల పిర్యాదు..!

మేకార్తి దినపత్రిక మార్చి 16 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



సిద్దిపేట జిల్లా ములుగు మండలం కొక్కొండ గ్రామంలో నాయిబ్రాహ్మణుల బొందల గడ్డను కబ్జా చేస్తూ కులం పేరుతో దూషించిన దోమకొండ (కుమ్మరి) బాలేష్ మరియు కబ్జాదారునికి వత్తాసు పలుకుతూ నాయిబ్రాహ్మణ కులాన్ని కులస్థులను నోటికి చెప్పరాని బూతు పదాలతో తిడుతూ మంగళొళ్ళు బొచ్చు కూడ పీకలేరని బెదిరించిన సర్పంచ్ ఆశెల్లి విజయలక్ష్మి భర్త వాసు గౌడ్ పైన వాసుగౌడ్‌తో వచ్చి తిట్టిన మురాడి బాబు, తలారి మల్లేశ్ ల పైన కూడ చట్టరిత్య చర్యలు తీసుకోవాలని సిద్దిపేట జిల్లా నాయిబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్వాల్ యాదనరేందర్ అన్నారు. జిల్లా అధ్యక్షుడు కొత్వాల్ యాదనరేందర్ ఆధ్వర్యంలో ములుగు మండలం కొక్కొండ మరియు కొత్తూర్ గ్రామాల నాయిబ్రాహ్మణ కులస్థులు వారి సమస్య గురించి జిల్లా కలెక్టరేట్లో పిర్యాదు చేసారు. కలెక్టర్ కార్యాలయంలో పిర్యాదు చేసినవారిలో జంపాల మల్లేశ్, జంపాల రవి, ఆంజనేయులు, నరేష్, నవీన్, క్రాంతికుమార్, వినోద తదితరులు పాల్గొన్నారు.

# రాణి లక్ష్మీ బాయి ఆత్మరక్షణ సెల్ఫ్ డిఫెన్స్

**- కరాటే శిక్షణ..**
**- కరాటే మాస్టర్ ముద్ర కోల ఆంజనేయులు..**

మేకార్తి దినపత్రిక మార్చి 16 గంభీరావుపేట మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వంలు ప్రవేశపెట్టిన రాణి లక్ష్మీబాయి ఆత్మ రక్ష ప్రశిక్షణ సెల్ఫ్ డిఫెన్స్ లో భాగంగా కరాటే శిక్షణ ( కియో జపాన్ షాటోకెన్ కరాటే అసోసియేషన్ ఇండియా ) ముద్రకొల ఆంజనేయులు కరాటే





మాస్టర్ ఆధ్వర్యంలో కొత్తపల్లి, ముచ్చర్ల, మల్లారెడ్డిపేట్, లింగన్నపేట్, ప్రభుత్వ పాఠశాలలో బాలికలకు కరాటే శిక్షణ ఇవ్వడం జరిగినది. ఈ సందర్భముగా ముద్రకొల ఆంజనేయులు కరాటే మాస్టర్ మాట్లాడుతు.. ఈ మధ్యకాలంలో బాలికల పైన జరుగుతున్నటువంటి అగత్యాలు దాడులు అనేక రకాలుగా ఒత్తిడీలు జరుగుతున్నాయి. వయసుతో సంబంధం లేకుండా జరుగుతున్నటువంటి దాడులను బాలికలు ఏ విధంగా ఎదుర్కోవడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాణి లక్ష్మీ బాయి ఆత్మ రక్ష ప్రశక్షిణ అనే పథకాన్ని తీసుకొచ్చినందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ.. బాలికలకు అన్ని రకాల వామఫ్, పంచ్స్, బ్లాక్స్, కిక్స్, స్పరింగ్, కాటస్, నేర్పించడం జరిగినది, కరాటే శిక్షణ కు సహకరించినటువంటి కొత్తపల్లి, ముచ్చర్ల, మల్లారెడ్డిపేట, లింగన్నపేట, ప్రధానోపాధ్యాయులకు ఉపాధ్యాయులకు ఉపాధ్యారాయులకు పీటీ ఉపాధ్యాయులకు నమస్కారాలు తెలియజేస్తున్నాను..

# జిల్లా సోషల్ మీడియా నరేంద్ర చారి నియామకం

**- చేసిన బీసి సాధికారిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య**



మేకార్తి దినపత్రిక, మార్చ్ 16 ముస్తాబాద్

బీసీ సాధికారిత సంఘం. రాజన్న సిరిసిల్ల జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులుగా నరేంద్ర చారిని నియామకం చేసిన బీసీ సాధికారిత సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య, ఉత్తర తెలంగాణ జిల్లాల అధ్యక్షులు పొలాస నరేందర్ మరియు బీసీ సాధికారిత సంఘం రాష్ట్ర యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మెంగని మనోహర్ లు. ఈ సందర్భంగా నరేంద్ర చారి మాట్లాడుతూ... నామీద నమ్మకంతో నాకు బీసీలను జాగృతం చేసే క్రమంలో నాకు ఈ బాధ్యతలను అప్పగించి, అవకాశం కల్పించిన బీసీ సాధికారిత సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్యకి, పొలాస నరేందర్ కి మరియు బీసీ సాధికారిత సంఘం స్టేట్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మెంగని మనోహర్ కి కృతజ్ఞతలు తెలియజేసారు.

# ఎంబీబీఎస్ లో చేరిన తెలంగాణ విద్యార్థులకు స్కాలర్‌షిప్ వచ్చే అవకాశం

మేకార్తి దినపత్రిక మర్చి 16.విజయ్ మోహన్ రెడ్డి కరీంనగర్ రూరల్ రిపోర్టర్

అవును, అఖిల భారత కోటా ద్వారా ఎంబీబీఎస్లో చేరిన తెలంగాణ విద్యార్థులకు స్కాలర్‌షిప్ వచ్చే అవకాశం ఉంది. తెలంగాణ రాష్ట్ర నివాసితులు అయి ఉండి, లేదా మైనారిటీ వర్గాలకు చెందిన వారు ద్వారా పోస్ట్-మెట్రిక్ స్కాలర్‌షిప్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ఆదాయ పరిమితి, అర్హత నిబంధనలకు లోబడి ట్యూషన్ ఫీజు రీయింబర్స్‌మెంట్ లభిస్తుంది. కీలక అంశాలు: - తెలంగాణ ప్రభుత్వ పోస్ట్-మెట్రిక్ స్కాలర్‌షిప్ పథకం. - అర్హత: తెలంగాణలో స్థిర నివాసం కుటుంబ వార్షిక ఆదాయ పరిమితిలకు 2 లక్షల లోపు, లకు 2 లక్షలకు పైన కొంత సడలింపు ఉండవచ్చు). - మినహాయింపు: లో చేరినా, విద్యార్థి తెలంగాణకు చెందినవారైతే ఈ పథకానికి అర్హులు. ప్రైవేట్ స్కాలర్‌షిప్‌లు: ఏ ఐ పీ మ్ యెస్ సెకడరీ వంటి ప్రైవేట్ స్కాలర్‌షిప్‌ల ద్వారా కూడా సాయం పొందవచ్చు. ముఖ్య గమనిక: ఏటా నిబంధనలు మారుతుంటాయి, కాబట్టి దరఖాస్తు చేసే ముందు అధికారిక వెబ్‌సైట్ మరియు కళాశాల పరిపాలనా విభాగాన్ని సంప్రదించడం మంచిది.




# తమ్ముని మృతికి కారణమైన అన్న అరెస్టు : సిద్దిపేట టూ టౌన్ పోలీస్.

మేకార్తి దినపత్రిక మార్చి 16 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

బోయగల్లి సిద్దిపేటలోని వంగలి రాములు, వంగలి ప్రభు, వంగలి కొండలు అని వారికి సంబంధించిన పాత ఇల్లు దరచేసుకోగా , వంగలి కొండలు పట్టుకొని మిగతా ఇద్దరికీ డబ్బులు చెల్లించినాడు కానీ అట్టి ఇంటిని కొండాల పేరు




మీద మార్చుటకు డబ్బులు తీసుకొని కూడా రాములు సంతకం చేయకుండా వేధింపులు చేయుచు మరియు వారి అమ్మమ్మకు చెందిన 60 గజాల భూమిని ఎవరికి తెలవకుండా వంగలి రాములు తన భార్య చంద్రకళ పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించుకుని అడిగినందుకు కొండాలును రాములు మరియు అతని భార్య చంద్రకళ తిట్టి అవమానించినందున అట్టి అవమానం భరించలేక వంగలి కొండలు పురుగుల మందు తాగుట వల్ల అది విషమించి అస్వస్థకు గురికాగా తన కుటుంబ సభ్యులు సిద్దిపేటలోని ప్రభుత్వాసుపత్రి తరలించి మెరుగైన చికిత్స గురించి హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించుండగా మరణించినాడని మృతుని యొక్క రెండవ అన్నయ్య వంగలి ప్రభు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఉపేందర్ ఇన్స్పెకర్ అఫ్ పోలీస్ టూ టౌన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించి, నిందితులు అయిన వంగలి రాములు అతని భార్య చంద్రకళను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగినదని టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ తెలిపారు.

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చిత్రపటానికి పాలాభిషేకం

**- చేసిన పెద్ద లింగాపూర్ 12 గ్రామాల రైతులు**
**- సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న కెనాల్ సమస్యకు 10 రోజుల్లో పరిష్కారం**

మేకార్తి దినపత్రిక మార్చి 16 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

12 గ్రామాల రైతులకు ఊరట… తీన్మార్ మల్లన్న చొరవతో కాలువ పనులకు గ్రీన్ సిగ్నల్ ఎమ్మెల్యేలు విఫలం… మల్లన్న ఒక్క ఫోన్‌తో కదిలిన ప్రభుత్వం

ప్రజల పక్షాన నిలిచిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ మల్లన్నకు రైతుల ధన్యవాదాలు సిరిసిల్ల జిల్లా పెద్ద లింగాపూర్ ప్రాంతంలో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న కెనాల్ కాలువ నిర్మాణ సమస్యకు చివరికి పరిష్కారం లభించింది. తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న గారి చొరవతో కేవలం పది రోజుల్లోనే ప్రభుత్వం కాలువ పనులను పూర్తి చేయాలని 3 కోట్ల పై చిలుకు నిధుల కేటాయింపు సాంక్షన్ లెటర్ జారీ



చేయడంతో 12 గ్రామాల రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. పెద్ద లింగాపూర్ ప్రాంతానికి సంబంధించిన కెనాల్ కాలువ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ అక్కడి రైతులు కొంతకాలంగా నిరసన కార్యక్రమాలు, దీక్షా శిబిరం ఏర్పాటు చేసుకొని ధర్నా నిర్వహిస్తున్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఈ సమస్యపై రైతులు పలుమార్లు స్థానిక ప్రజాప్రతినిధులను సంప్రదించినప్పటికీ సమస్యకు పరిష్కారం దొరకలేదు. ఎన్నికల సమయంలో రైతులకు హామీలు ఇచ్చిన స్థానిక ఎమ్మెల్యేలు కేటీఆర్ మరియు కవ్వంపల్లి సత్యనారాయణ తరువాత రైతుల సమస్యలను పట్టించుకోలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో రైతుల నేరుగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న గారి కార్యాలయానికి వెళ్లి వారి సమస్యను విన్నపించుకున్నారూ.. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న గారు నేరుగా నిరసన శిబిరానికి చేరుకుని రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అక్కడి నుంచే నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి మరియు ప్రిన్సిపల్ సెక్రెటరీకి ఫోన్ చేసి సమస్య తీవ్రతను వివరించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి వెంటనే సమస్యపై నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. మల్లన్న గారి చొరవతో ప్రభుత్వం స్పందించి కేవలం పది రోజుల్లోనే కాలువ పనులను పూర్తి చేయాలని అధికారికంగా సాంక్షన్ లెటర్ జారీ చేయడంతో పెద్ద లింగాపూర్ పరిసర ప్రాంతాల 12 గ్రామాల రైతులకు భారీ ఊరట లభించింది. ఈ సందర్భంగా పెద్ద లింగాపూర్ రైతులు మాట్లాడుతూ "సంవత్సరాలుగా మా సమస్య ఎవరూ పట్టించుకోలేదు. కానీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వచ్చి మా సమస్యను వినగానే వెంటనే చర్యలు తీసుకుని కేవలం పది రోజుల్లోనే పరిష్కారం తీసుకొచ్చారు. మా రైతుల తరపున ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం" అంటూ ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. దీక్ష విరమించిన రైతులు : ఇచ్చిన మాట ప్రకారం కెనాల్ పనులు పూర్తి చేయిస్తానని మల్లన్న హామీ ఇవ్వడంతో నేడు ఆ సమస్యకు పరిష్కారం లభించింది. దీంతో స్థానిక తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా నాయకులు రైతులకు నిమ్మరసం ఇచ్చి వారి దీక్షను విరమింప చేశారు. అలాగే పార్టీ శ్రేణులు మాట్లాడుతూ రైతులకు అన్నివేళలా టీఆర్పీ పార్టీ అండగా ఉంటుందని మీరు అధైర్య పడొద్దని మునుముందు ఎలాంటి సమస్యలు మీకు ఎదురైన కూడా పార్టీ అన్నివేళలా అండగా ఉంటుందని వాళ్లు హామీ ఇచ్చారు.

రైతుల సమస్యలపై ఎల్లప్పుడూ స్పందిస్తూ, ప్రజల పక్షాన నిలబడే పార్టీగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ పనిచేస్తోందని ఈ ఘటన మరోసారి నిరూపించిందని పార్టీ నాయకులు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారమే తమ పార్టీ ప్రధాన లక్ష్యమని, భవిష్యత్తులో కూడా రైతులు, పేదలు, బీసీలు మరియు సాధారణ ప్రజల హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తామని పేర్కొన్నారు.

# సిద్దిపేట జిల్లా ప్రతిభ గల యువతకు సువర్ణావకాశం - వచ్చే నెలలో భారీ జాబ్ మేళా

మేకార్తి దినపత్రిక మార్చి 16 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో వచ్చే నెలలో భారీ జాబ్ మేళా నిర్వహించనున్నట్లు సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ తెలిపారు. ఈ



మేరకు సోమవారం కమిషనరేట్ కార్యాలయంలో జిల్లాలోని పలు ప్రముఖ కంపెనీల ప్రతినిధులతో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిపి మాట్లాడుతూ.. ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావడానికి ఇప్పటికే 20కి పైగా ప్రముఖ కంపెనీలు ముందుకు వచ్చాయని , 18 ఏళ్లు నిండిన యువతీ యువకులు ఎవరైనా ఈ జాబ్ మేళాకు హాజరుకావచ్చు. ఏదైనా విద్యా అర్హత కలిగిన వారికి వారి నైపుణ్యానికి తగ్గట్టుగా అవకాశాలు కల్పించబడతాయి. సామాజిక బాధ్యతగా యువతకు అండగా నిలవాలనుకునే మరిన్ని కంపెనీలు ఈ చొరవలో భాగస్వామ్యం కావాలని, ఆసక్తి గల సంస్థలు సిద్దిపేట పోలీసులను సంప్రదించాలని సీపీ కోరారు.

**రిజిస్ట్రేషన్ ప్రక్రియ:**

ఈ జాబ్ మేళాలో పాల్గొనదలిచిన అభ్యర్థులు ఆన్‌లైన్‌లో తమ పేర్లతో పాటు విద్యార్హత నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఇందుకు సంబంధించిన ఆన్లైన్ లింక్ ఈ నెల చివరలో విడుదల చేయబడుతుందని, జిల్లాలోని యువత తమ ప్రతిభను చాటుకుని, స్థిరపడాలనే ఉద్దేశంతో ఈ ముందడుగు కార్యక్రమాన్ని చేపడుతున్నాం. నిరుద్యోగులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సిపి రష్మీ పెరుమాళ్ కోరారు.

# మార్చి 31 వరకు తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

మేకార్తి దినపత్రిక, మార్చ్ హైదరాబాద్

హైదరాబాద్ తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు మార్చి 31 వరకు జరగనున్నాయి. ఈ మేరకు బీఏసీ సమావేశంలో నిర్ణయించారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అధ్యక్షత బీఏసీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నిర్వహణపై కీలక నిర్ణయం తీసుకున్నారు. మార్చి 16 నుంచి మార్చి 31 వరకు సమావేశాలను నిర్వహించాలని బీఏసీలో నిర్ణయించారు. ఈరోజు(సోమవారం) ఉదయం గవర్నర్ శివప్రతాప్ శుక్లా ప్రసంగంతో అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం అనంతరం స్పీకర్ సభను రేపటికి(మంగళవారం) వాయిదా వేశారు. అనంతరం స్పీకర్ ఛాంబర్‌లో బీఏసీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఎన్ని రోజులు నిర్వహించాలనే దానిపై చర్చించారు. రేపు(మార్చి 17), ఎల్లుండి(మార్చి 18) గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదం తెలిపే తీర్మానంపై చర్చ జరగనుంది. ఈనెల 20న అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది. ఆపై 23 నుంచి 26 వరకు బడ్జెట్‌పై చర్చలు జరపనున్నారు. మార్చి 31న ద్రవ్య వినిమియ బిల్లుపై చర్చ జరగనుంది.




అలాగే ఉగాది, రంజాన్, శ్రీరామనవమికి అసెంబ్లీకి సెలవులు ప్రకటించనున్నారు. బీఏసీ సమావేశానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు, విప్ బీర్ల ఐలయ్య హాజరయ్యారు. బీఆర్ఎస్ నుంచి హరీశ్ రావు, కేపీ వివేక్ హాజరవగా.. బీజేపీ నుంచి మహేశ్వర్ రెడ్డి, ఎంఐఎం నుంచి అక్బరుద్దీన్, సీపీఐ నుంచి కూనంనేని సాంబశివరావు సమావేశంలో పాల్గొన్నారు.

# డాక్టర్ నందిని సిధారెడ్డి కి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం.

మేకార్తి దినపత్రిక మార్చి 16 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

తెలంగాణకు చెందిన ప్రముఖ కవి, రచయిత డాక్టర్ నందిని సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ 2025 పురస్కారం లభించడం పట్ల, సిధారెడ్డి కి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శుభాభినందనలు తెలియజేశారు. తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని చాటిన కవి నందిని సిధారెడ్డి రాసిన "అనిమేష" కవితా సంపుటికి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం దక్కడం తెలంగాణకు గర్వకారణమని పేర్కొన్నారు.



# బీడీ కార్మికుల జీవన భృతి పై అసెంబ్లీ లో చర్చించాలి..

**-తగిన బడ్జెట్ కెంటాయించాలి,**
**-తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ రాష్ట్ర అధ్యక్షుడు యస్, సిద్దిరాములు డిమాండ్..**

మేకార్తి దినపత్రిక,
తెలంగాణ రాష్ట్రములోని బీడీ పరిశ్రమ లో పనిచేయు బీడీ కార్మికులు, ప్యాకర్లు, బట్టి, చటన్,నెలసరి ఉద్యోగులకు, టేకేదార్లకు కాంగ్రెస్ ప్రభుత్వం గత అసెంబ్లీ ఎన్నికలలో ఎలాంటి షరతు లేకుండా 4016/-రూ,ల,జీవన భృతి ఇస్తామని,2014సం,ఫిబ్రవరి,28,కటాఫ్ తేదీని తోలగిస్తామని,బీడీ కార్మికుల ఓట్లు వేసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలు దాటిన నేటికీ బీడీ కార్మికుల కు ఇచ్చిన హామీ నేటికీ అమలు చేయలేదు, ఇట్టికై నెలకు రూ.4016, జీవన భృతి అమలు చేయడానికి రాష్ట్ర బడ్జెట్లో తగిన బడ్జెట్ కేటాయింపులు చేయాలనే విజ్ఞప్తి.తెలంగాణ రాష్ట్రంలోని బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న అన్ని రంగాల కార్మికులకు(బీడీ కార్మికులు, బీడీ టేకేదారులు ప్యాకర్లు, బట్టి--చటన్ టేబుల్ పని చేసే కార్మికులు) తదితర కార్మికులు ప్రస్తుతం తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. బీడీ పరిశ్రమలో పనులు గణనీయంగా తగ్గిపోవడం, కేంద్ర ప్రభుత్వం విధిస్తున్న పలు ఆంక్షల(పుర్రె గుర్తు గొంతు క్యాన్సర్ కోపటవ్ చట్టం జి.ఎస్.టీ.) కారణంగా కార్మికులకు నెలలో తగినంత పని దొరకడం లేదు. చాలామంది కార్మికులకు నెలలో 10 రోజులు కూడా పని దొరకని పరిస్థితి ఏర్పడింది. దీని వల్ల వారి కుటుంబాలు జీవనోపాధి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతూ, అర్థాకలితో జీవించే పరిస్థితి ఏర్పడింది.ఈ నేపథ్యంలో గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ బీడీ కార్మికులకు నెలకు రూ.4016, జీవన భృతి అందిస్తామని ఇచ్చిన హామీ



కార్మికుల్లో ఎంతో ఆశను కలిగించింది. ఆ హామీ ప్రకారం ఈ అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర బడ్జెట్లో తగిన నిధులు కేటాయించి, పి.ఎఫ్. నంబరు ఉన్న ప్రతి బీడీ కార్మికులు బీడీ టేకె దారులకు, ప్యాకర్, బట్టి--చటన్ టేబుల్ పని చేసే కార్మికులకు తదితర కార్మికులకు ఎలాంటి షరతులు లేకుండా నెలకు రూ.4016 జీవన భృతి అందించే విధంగా చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాము.అలాగే గత బీఆర్ఎస్ ప్రభుత్వం విధించిన 2014 కటాఫ్ తేదీని రద్దు చేసి, అర్హులైన ప్రతి బీడీ పరిశ్రమలో వివిధ రంగాలలో పనిచేయుచున్న కార్మికులకు ఎటువంటి షరతులు లేకుండా ఈ పథకం వర్తించేలా చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము. తెలంగాణ రాష్ట్రంలో లక్షలాది బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న కుటుంబాలు ఈ జీవన భృతి పై ఆశలు పెట్టుకొని ఉన్నాయి. ప్రభుత్వం ఈ హామీని అమలు చేస్తే కార్మిక కుటుంబాలకు పెద్ద ఊరట నిచ్చినట్టవుతుంది. కాబట్టి బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న వివిధ రంగాల కార్మికుల కష్టాలు, వారి కుటుంబాల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని ఈ అసెంబ్లీ సమావేశాల్లో తగిన బడ్జెట్ కేటాయించి నెలకు రూ.4016 జీవన భృతి అమలు చేయాలని మీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాము.

# జనాభా గణనను సమర్ధవంతంగా నిర్వహించాలి అదనపు కలెక్టర్ విక్టర్..

మేకార్తి దినపత్రిక,
2026 సెన్సస్ 2027 కు సంబంధించిన దశ -1 గృహ జాబితా,గృహ గణన ( హెచ్.ఎల్ ఓ.) కార్యక్రమం నిర్వహణకు సంబంధించి జిల్లా స్థాయి సబ్ డివిజన్ స్థాయి ఛార్జ్ స్థాయి అధికారులకు ఆదివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ వి.విక్టర్ ఆద్వర్యం లో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు.తెలంగాణ సెన్సస్ ఆపరేషన్స్ డైరెక్టర్ సూచనల మేరకు రాష్ట్రవ్యాప్తంగా గృహ జాబితా, గృహ గణన కార్యక్రమం 2026 మే 11 నుండి ప్రారంభం కానున్న నేపథ్యంలో ఎన్యూమరేటర్లు , సూపర్వైజర్ల కు శిక్షణ సందర్భంగా జిల్లా/ఉపజిల్లా అధికారులు, ఛార్జ్ అధికారులు, ఛార్జ్ క్లర్కులు, టెక్నికల్ అసిస్టెంట్లు , ఫీల్డ్ ట్రైనర్లు వంటి జనాభా గణన 2027 విధులకు కేటాయించిన అధికారులకు



ముందస్తుగా శిక్షణ ఇవ్వడం జరుగుతున్నదని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా జిల్లాలోని జిల్లా సబ్-డివిజనల్ అధికారులు,ఛార్జ్ అధికారులకు లెవల్ -1 శిక్షణా కార్యక్రమం 15.03.2026 నుండి 17.03.2026 వరకు నిర్వహించడం జరుగుతుందని ఈ శిక్షణ కార్యక్రమం ఐ.డి.ఓ.సి. లోని సమావేశ మందిరంలో 3 రోజులపాటు 15 నుండి 17 వరకు ప్రతి రోజు ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం 6:00 గంటల వరకు శిక్షణ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.అదనపు జిల్లా సెన్సస్ అధికారి, సబ్-డివిజనల్ జిల్లా సెన్సస్ అధికారులు, ఛార్జ్ సెన్సస్ అధికారులు , అదనపు ఛార్జ్ సెన్సస్ అధికారులుగా నియమించబడిన అధికారులు ఈ శిక్షణలో దిశా నిర్దేశం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జనాభా లెక్కల గణన ప్రక్రియ ను సమర్దవంతంగా నిర్వహించాలని, ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు , మౌలిక వసతుల ప్రణాళికలను ఖచ్చితమైన జనగణన గణాంకాలు పునాదిగా ఉంటాయని తెలిపారు.జనాభా గణన ను సాంకేతిక పరిజ్ఞానంతో డిజిటల్ పద్ధతిలో పారదర్శకంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. మొత్తం 33 అంశాలపై సమగ్ర సమాచారం సేకరించబడుతుందని మొదటి దశలో గృహాలు, భవనాలు, కుటుంబ వివరాలు, రెండో దశలో వ్యక్తిగత వివరాలు నమోదు చేస్తారని తెలిపారు.అధికారులు, ఎన్యూమరేటర్లు సమన్వయంతో పనిచేసి నిర్ణీత కాలపరిమితి లో జనాభా గణన ను పూర్తి చేయాలని ఆయన సూచించారు.శిక్షణలో అదనపు కలెక్టర్ మధుమోహన్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, సీఈఓ చందర్, ఆర్.డి.ఓ. వీణ, సి.పి. ఓ.రఘునందన్, జిల్లాలోని సంబంధిత అధికారులు, తహశీల్దార్లు, ఏం.పి.డి. ఓ.లు, మున్సిపల్ కమిషనర్లు ఇతర సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఊరు సుభ్రతే శ్రీరామరక్ష..

**- అధికారులు ప్రజాపతినేలు కాకుండా ప్రజలు కూడా భాగస్వాములు కావాలి కౌన్సిలర్ జైపాల్ నాయక్**
**- బహిరంగ ప్రదేశాలలో చెత్త వేస్తే జరిమానా విధిస్తాం మున్సిపల్ కమిషనర్ -గణేష్ రెడ్డి**

మేకార్తి దినపత్రిక,
మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపాలిటీలోని నాలుగో వార్డ్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మునిసిపల్ కమిషనర్ తో కలిసి నాలుగో వార్డ్ కౌన్సిలర్ జైపాల్ నాయక్ పర్యటించారు కమిషనర్ మాట్లాడుతూ. బహిరంగ ప్రదేశాలలో చెత్త వేస్తే జరిమానా విధిస్తామని అందరూ బహిరంగ ప్రదేశానికి శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు నాలుగో వార్డ్ కౌన్సిలర్ జైపాల్ నాయక్ మాట్లాడుతూ. మన వార్డు శుభ్రత శ్రీరామరక్షాన్ని వాడను శుభ్రంగా ఉంచుకొని మనమందరం ఆరోగ్యంగా ఉండాలని మున్సిపాలిటీలోని నాలుగో వార్డ్ ఆదర్శవార్డుగా తీర్చిదిద్దడానికి



పనిచేస్తామని ప్రజలందరూ సహకరించాలని కోరారు ప్రతి ఒక్కరూ భాగస్వాములుగా ఉండి వార్డు పరిసరాల ప్రాంతం పరిశుభ్రంగా ఉంచుకొని మన వార్డు మున్సిపాలిటీలోని ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దేల పని చేద్దామని అందరి సాయ సహకారాలతో ముందుకు వెళ్దామని కోరారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ సాని సానిటీజర్ ఆఫీసర్ మధు వార్డు జవాన్ ఇర్ఫాన్ వార్డ్ యువకులు నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ నామస్మరణతో రాజ్యాంగ చైతన్యం

మేకార్తి దినపత్రిక,
మల్యాల మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ యువజన సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో "అంబేద్కర్ నామస్మరణ - రాజ్యాంగ పీఠిక పఠనం" కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే దేశానికి నిజమైన రక్షణ కవచమని, బహుజనులందరూ రాజ్యాంగాన్ని క్షుణ్ణంగా చదవడమే కాకుండా దానిని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని వక్తలు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బి ఎ ఎం సి ఈ ఎఫ్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు రెవెల్లి రవీందర్ గారు మాట్లాడుతూ,



రాజ్యాంగం కల్పించిన హక్కుల వల్లే నేడు మనం గౌరవంగా బ్రతుకుతున్నామని పేర్కొన్నారు. అనంతరం ఆయన అందరితో రాజ్యాంగ పీఠికను చదివించారు.అదేవిధంగా, బహుజన జనజాగృతి కారుడు మాన్యవర్ కాన్షీరామ్ జయంతిని సంఘం సభ్యులు ఘనంగా నిర్వహించారు. కాన్షీరామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నేటి తరం నాయకులందరూ కాన్షీరామ్ పోరాట పటిమను, ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని ఈ సందర్భంగా నేతలు కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు పూదూరు గంగస్వామి, ఉపాధ్యక్షులు నక్క సురేష్, ఆకుల బాబయ్య, మడుగుల వెంకటస్వామి, గుడిసె రవి, శనిగపురం తిరుపతి, బత్తిని శ్రీనివాస్, మ్యాక లక్ష్మణ్, తాళ్ల హరినాథ్, బెజ్జంకి బుజ్జన్న, మునుగురు నివాస్, బెక్కం రాజ గంగయ్య, మల్యాల వీరకుమార్, వరికుప్పల విజయ్, మహేష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# జోగిపేట మున్సిపాలిటీ వైస్ చైర్మన్ సన్మానించిన సదాశివపేట మండల్ ఆత్మకూర్ గ్రామా సర్పంచ్ నిఖిత బింబదర్ చారీ

**- మాజీ సర్పంచ్ ఇందూరి గంగన్న**

మేకార్తి దినపత్రిక,
ఆందోల్ నియోజకవర్గం లోని జోగిపేట మున్సిపలిటీ వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు)నూ సదాశివపేట మండలం ఆత్మకూర్ గ్రామా సర్పంచ్ నిఖిత బింబదర్ చారి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమం లో ఆత్మకూర్ గ్రామ మాజీ సర్పంచ్ ఇందూరి గంగన్న ఆత్మకూర్ మైనారిటీ లీడర్ మహమ్మద్ ఇసుబు సీనియర్ కాంగ్రెస్ లీడర్ మెట్టు బస్వారాజ్ తదితరులు పాల్గొన్నారు



# ప్రజాపరిపాలనలో పరిశుద్ధ్య కార్మికులకు ఘనంగా సన్మానం.

**- పరిశుద్ధ్య కార్మికులకు సామాగ్రి పంపిణీ..!**

మేకార్తి దినపత్రిక,



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం కోహిర్ మండల్ మద్రి గ్రామ పంచాయతీ పరిధిలో గ్రామ సర్పంచ్ వసంత అనిల్ ఆధ్వర్యంలో అర్యోగమే మహా భాగ్యం అనే విధానంతో పరిశుధ్య కార్మికులకు నిత్యావ సరాలు సామాగ్రి గ్రామ సర్పంచ్ చే పంపిణి చేశారు.పంచాయతీ పరిశుద్ధ కార్మికుడు మాట్లాడుతూ ప్రజాపాలన - ప్రజాపరిపాలనలో కార్యక్రమములో పరిశుద్ధ్య కార్మికుల అందరికి ఘనంగా సన్మానం చేసి నిత్యావసర సామాగ్రి పంపిణీ చేసినందుకు సంతోషం వ్యక్తపరిచారు. పరిశుద్ధ్య కార్మికులు సామాగ్రి పంపిణీ చేసినందుకు అందరు కార్మికులు గ్రామ సర్పంచ్ కు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పరిశుద్ధ కార్మి కులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ గడ్డపైకి మీకు సాదార స్వగతం.

మేకార్తి దినపత్రిక,
ఈరోజు హైదరాబాద్ లో అఖిల భారత మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఆల్క లాంబ గారిని తెలంగాణకు స్వాగతం పలికిన జహీరాబాద్ నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి అస్మా .రాష్ట్రంలో పలు పార్టీ కారిక్రామలకు విచ్చేసిన స్థానిక సమస్యలపై చర్చించడం, మరియు కార్యకర్తలను ఉత్సాహపరచడం పార్టీ ఉనికిని మరింత బలోపేతం చేయడనికి విచ్చేసిన ఆల్క లాంబ గారిని స్వాగతం చేయడం జరిగింది.



# గూడూరు గ్రామంలో సిద్దుల బిక్షపతి ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

**ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ యూవ నాయకులు వంగూరి దిలీప్**

మేకార్తి దినపత్రిక, మార్చ్ 16 ముస్తాబాద్



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల గూడూరు గ్రామంలో సిద్దుల బిక్షపతి ముస్లిం సోదరలకు ఇఫ్తార్ విందు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో వార్డ్ మెంబర్స్ పుల్లూరి సంతోష్ చాకలి బాబు. బిఆర్ఎస్ పార్టీ యూవ నాయకులు వంగూరి దిలీప్. చెక్కపెల్లి వెంకటేష్ కోడూరి మనీష్. ఎదునూరి శివ ముస్లిం సోదరులు పాల్గొన్నారు వారు బిక్షపతికి ధన్యవాదములు తెలియజేయడం జరిగింది.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com